www.prajasakti.com

ప్రజాశక్తి

బుధవారం 7 డిసెంబర్ 2022

13న ఎలక్ట్రానిక్ పరికరాలకు వేలం

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం

సమాచార పౌర సంబంధాల శాఖ రాజమహేంద్రవరం కార్యాలయంలో దీర్ఘకాలికంగా నిరుపయోగంగా ఉండి, రద్దు పరచిన ఎలక్ట్రానిక్ పరికరాలు, పనిముట్లను ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు యథార్థ స్థితిలో ఈ నెల 13న ఉదయం 11 గంటలకు వేలం వేస్తున్నట్లు జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి సిహెచ్.శ్రీనివాస్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. వీటిని కొనుగోలు చేసే ఆసక్తి కలిగిన వారు డోర్ నంబర్ 55-7-75, వాటర్ ట్యాంక్ వద్ద, జడ్జి గారి బంగ్లా రోడ్, విద్యానగర్, సువిశేషపురం, రాజమహేంద్రవరం చిరునామాలో ఉదయం 11 నుంచి 4.30 గంటల వరకూ ఆ పరికరాలను చూడవచ్చని తెలిపారు. మరిన్ని వివరాలకు 9121215342, 9010579123 నెంబర్లలో సంప్రదించాలని తెలిపారు.

అర్హులైన పేదలందరికీ ప్రయోజనాలు

ప్రజాశక్తి-చాగల్లు

వైసిపి ప్రభుత్వం ఏర్పడిన ఈ మూడేళ్లలో ప్రతి పేదవానికి ప్రయోజనం జరిగిందని హోమ్ శాఖ మంత్రి తానేటి వనిత పేర్కొన్నారు. మంగళవారం ఊనగట్ల గ్రామంలో మంత్రి వనిత గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి వనిత మాట్లాడుతూ పార్టీలకు, రాజకీయాలకు అతీతంగా అర్హులకు పథకాలను వర్తింపు చేస్తున్నామన్నారు. దళారులను ఆశ్రయించాల్సిన అవసరం లేకుండా వాలంటీర్ ద్వారా ఇంటికే వచ్చి అర్హులకు పథకాలను వర్తింపజేస్తున్నామని తెలిపారు. ఇచ్చిన హామీలే కాదు, ఇవ్వని హామీలు కూడా అమలు చేసిన ఘనత సిఎం వైఎస్.జగన్‌కే దక్కుతుందని మంత్రి వనిత తెలిపారు. తూర్పు గోదావరి జిల్లాలో 4,596 డ్వాక్రా సంఘాలకు రూ.45.51 కోట్ల మేర సున్నా వడ్డీ రాయితీని అందించామన్నారు. అమ్మఒడి, రుణ మాఫీ, జగనన్న విద్యా దీవెన, వసతి దీవెన వంటి బృహత్తర పథకాలను పేద ప్రజలకు లబ్ధి చేకూరే విధంగా చర్యలు తీసుకుంటున్నామని మంత్రి తెలిపారు. పేదల ఇంటి కల నెరవేర్చే దిశగా, రాష్ట్రంలో 32 లక్షల ఇళ్ల స్థల పట్టాలు ఇచ్చి, ఇళ్లు కట్టించి ఇస్తున్నట్లు చెప్పారు. అర్హత ఉండి ఇళ్ల స్థలాల కోసం దరఖాస్తులు చేసుకుంటే 90 రోజుల్లో ఇంటి స్థలం ఇచ్చే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎఎంసి చైర్మన్ వల్లభనీ గంగాధర శ్రీనివాస్, సర్పంచులు మట్లా వెంకట్రావు, సర్పంచులు ముప్పిడి మహాలక్ష్మి, కుదప రాంబాబు, ఆత్కూరి గోపి, బోళ్ల ధనలక్ష్మి, గుడపటి శ్రీమన్నారాయణ, లంకసాని రామకృష్ణ, పోసిన శ్రీకృష్ణదేవరాయులు, తోట రామకృష్ణ, ఉప్పులూరు సూరిబాబు, తహశీల్దారు ఎం.శ్రీనివాసరావు, ఎంపిడిఒ బి.రామ్‌ప్రసాద్ పాల్గొన్నారు.

గ్రామంలో పర్యటిస్తున్న మంత్రి వనిత

ఎస్ఎఫ్ఐ నూతన కార్యవర్గం ఎన్నిక

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం

ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీని మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. విక్రమ్ హాల్లో రెండు రోజుల నిర్వహించిన మహాసభలో జిల్లా అధ్యక్షునిగా వి.రాంబాబు, కార్యదర్శిగా ఎన్.రాజా, ఉపాధ్యక్షులుగా డి.అశోక్, భాస్కర్, మహాలక్ష్మి, జిల్లా కమిటీ సభ్యులుగా టి.రాజేష్, నాగరాజు, సత్య, జోసెఫ్, సురేష్, ప్రసన్న, మహేష్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ రాష్ట్రంలో వైసిపి అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యార్థులకు ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో విఫలమయ్యిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యా వ్యతిరేక విధానాలను వెంటనే మానుకోవాలని, లేని పక్షంలో భవిష్యత్తులో విద్యార్థులతో కలిసి ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఈ సందర్భంగా పలు తీర్మానాలను ఆమోదించారు. రాజమండ్రి ప్రభుత్వ డిగ్రీ (ఆర్ట్స్) కళాశాలలో అదనపు తరగతి గదులు నిర్మించాలని, అద్దె భవనాల్లో ఉన్న ఎస్సి, ఎస్టి హాస్టల్ బిల్డింగ్‌లకు సొంత భవనాలు నిర్మించాలని, కందుకూరి విద్యాసంస్థల కాంపౌండ్ వాల్ లోపల ఉన్న భవనాలు, క్రీడామైదానం, హాస్టల్ సైతం విద్యాసంస్థలకే చెందాలని, నియోజకవర్గాల వారీగా డిగ్రీ కాలేజ్ వెంటనే ఏర్పాటు చేయాలని, కొవ్వూరు నూతన డిగ్రీ కాలేజీని వెంటనే ప్రారంభించాలని, తీర్మానించారు.

వి.రాంబాబు, అధ్యక్షుడు

ఎన్.రాజా, కార్యదర్శి

ఎన్నికైన ఎస్ఎఫ్ఐ కార్యవర్గం

ప్రోత్సాహకాలను వినియోగించుకోవాలి

ప్రజాశక్తి-కొవ్వూరు రూరల్

రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ డాక్టర్ కె.మాధవీలత పేర్కొన్నారు. మంగళవారం కొవ్వూరులోని జెడ్‌పి హైస్కూల్, జూనియర్ కాలేజీల్లో నాడు-నేడు పనులను ఆమె తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ బోధన వివరాలను తెలుసుకున్నారు. విద్యార్థుల పఠన శక్తిని పరిశీలించి వారితో ఇంగ్లీష్ మీడియం పాఠ్య పుస్తకాలు చదవమన్నారు. వారిలో ధారణా శక్తిని పరిశీలించి అభినందించారు. నిరంతరం చదవడం ద్వారా చదవడం అలవాటు అవుతుందని, ప్రతి రోజూ కనీసం ఒక పేరా చదవాలని సూచించారు. తోటి విద్యార్థులు చదివే సమయంలో తప్పులు వచ్చినా నవ్వకుండా వారిని ప్రోత్సహిస్తూ ఉండాలని సూచించారు. ముఖ్యమంత్రి విద్యకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నారని చెప్పారు. జగనన్న విద్యా దీవెన, అమ్మ ఒడి, వసతి దీవెన, తదితర ఎన్నో పథకాలు అమలు చేస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో డివైఇఒ జెవిఎస్ఎస్.సుబ్రహ్మణ్యం, డిఇ శక్తీశ్వరరావు, ఎఇ ఎస్.శ్రీనివాసరావు, డిఇఒ అబ్రహాం, డిప్యూటీ ఇఒ తిరుమలరావు, ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ కె.సతీష్, తదితరులు పాల్గొన్నారు.

సర్పంచులకు శిక్షణ తరగతులు

ప్రజాశక్తి-గోకవరం

స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో డిపిడిపి, బిపిడిపి 2022-23 ప్రణాళికపై సర్పంచులు, ఎంపిటిసిలు, సచివాలయ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులకు మంగళవారం శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా గోకవరం ఎంపిపి సుంకర శ్రీవల్లి వీరబాబు పాల్గొని శిక్షణ తరగతులను ప్రారంభించారు. తొలుత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళ లర్పించారు. ఈ కార్యక్రమంలో చింతల అనిల్ కుమార్, వైస్ ఎంపిపి మడికి మైనర్ బాబు, ఇఒపిఆర్‌డి ఎం.రాజేశ్వరరావు, ఎఒ శ్రీనివాస్ దొర పాల్గొన్నారు.

లింగ వివక్ష, వేధింపులపై అవగాహన

ప్రజాశక్తి కొవ్వూరు రూరల్

మహిళలపై లైంగిక వేధింపులు, లింగ వివక్ష నిర్మూలనపై కొవ్వూరు అర్బన్ పరిధిలో ఔరంగాబాద్ సచివాలయంలో బుధారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కో - ఆర్డినేటర్ ఎస్ ఆదిత్య సైబర్ నేరాలు బాల్య వివాహాలు హెల్ప్ లైన్ గృహ హింస గురించి అవగాహన కల్పించారు. అనంతరం సచివాలయ పనితీరుని గమనించారు. ఎస్‌డిజి సర్వేను ఆయుష్ మాన్ భారత్ సర్వేను వేగవంతం చేయాలని ఆదిత్య తెలిపారు. సచివాలయం సిబ్బంది వైద్య సేవలు ప్రజలకి ఎప్పుడు అందుబాటులోనే ఉండేటట్లు చూడాలని, అక్కడ ఉన్న అంగన్‌వాడీ సెంటర్‌ను సందర్శించి అక్కడ ఉన్న తల్లులు, పిల్లలతో మాట్లాడారు. పౌష్టికాహారం, అనారోగ్యం, రక్తహీనత గురించి వారికి వివరించారు.

దీక్షలో పాల్గొన్న తల్లిదండ్రులు

కుమార్తె ఆచూకీ కోసం దీక్ష

ప్రజాశక్తి-తాళ్లపూడి

మిస్సింగ్ కేసు నమోదై 16 రోజులు దాటినా పోలీసులు తన కుమార్తె ఆచూకీ తెలుసుకోలేదని ఒక వివాహిత తల్లిదండ్రులు ప్రభుత్వ కార్యాలయాల రహదారిలో మంగళవారం నిరాహార చేపట్టారు. ఏలూరు జిల్లా బుట్టాయిగూడెం మండలం నూతిరామన్నపాలెం గ్రామానికి చెందిన బండి రామకృష్ణ, వరలక్ష్మి దంపతుల కుమార్తె జ్యోతిని తూర్పు గోదావరి జిల్లా తాళ్లపూడి మండలం రాగోలపల్లికి చెందిన నీరుకొండ శ్రీనివాస్‌కు 12 ఏళ్ల క్రితం వివాహం జరిపించామని, పసుపు కుంకాలుగా ఇస్తానన్న భూమి యాక్ట్ కారణంగా రిజిస్ట్రేషన్ చేయించలేకపోయామని జ్యోతి తల్లిదండ్రులు తెలిపారు. ఏ కారణం చేతనో తన కుమార్తెను అత్తింటి వారు వేధిస్తున్నారని తమతో చెప్పుకుని బాధపడేదని తెలిపారు. నవంబర్ 13వ తేదీ రాత్రి గొడవపడ్డారని, 14న ఇంటి నుంచి కుమార్తె వెళ్లపోయిందని అల్లుడు ద్వారా తెలిసిందన్నారు. ఈ విషయంపై 19న తాళ్లపూడి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశామన్నారు. అనంతరం కుమార్తె ఆచూకీ కోసం అడిగితే డ్యూటీలో ఉన్న పోలీస్ సిబ్బంది చులకనగా మాట్లాడారని వాపోయారు. ఈ విషయమై ఎస్ఐ కెవి.రమణను వివరణ కోరగా తన భార్య జ్యోతి కనిపించడం లేదని నీరుకొండ శ్రీనివాస్ ఇచ్చిన ఫిర్యాదుపై కేసు దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

కడియంలో టిఎస్ ఛీఫ్ సెక్రటరీ

ప్రజాశక్తి-కడియం

తెలంగాణ రాష్ట్ర ఇరిగేషన్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ రజత్ కుమార్ కడియం ఎకెఎస్‌వి నర్సరీని మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయనకు నర్సరీ అధినేత రత్నం అయ్యప్ప ఘనస్వాగతం పలికారు. నర్సరీ అంతా పరిశీలించిన రజత్ కుమార్‌కు పలు రకాల మొక్కల పెంపకం గూర్చి అయ్యప్ప వివరించారు. నర్సరీ వ్యవస్థ గూర్చి పలు అంశాలను ఆయన అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట ఇరిగేషన్ సూపరింటెండెంట్ కె.నరసింహమూర్తి, గోదావరి హెడ్ వర్క్స్ ఇఇ ఆర్.కాశీవిశ్వేశ్వరరావు, నర్సరీ రైతులు తాడాల వెంకటేశ్వరరావు, రత్నం దొరబాబు ఉన్నారు.

బిక్కవోలు ప్రెస్‌క్లబ్ ఎన్నిక

ప్రజాశక్తి-బిక్కవోలు

వర్కింగ్ జర్నలిస్టుల యూనియన్, ప్రెస్‌క్లబ్ కార్యవర్గం మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నికయ్యింది. గౌరవాధ్యక్షునిగా వెంకటరెడ్డి (బుజ్జి), అధ్యక్షునిగా అశోక్, ఎన్నికయ్యారు. నూతన కార్యవర్గానికి అనపర్తి ఎంఎల్‌ఎ సత్తి సూర్యానారాయణరెడ్డి, టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, జనసేన నియోజకవర్గ ఇన్‌ఛార్జి శ్రీనివాస్,కర్రి ముకుందరెడ్డి, ఎంపిపి జ్యోతిర్మయి సత్యనారాయణ రెడ్డి, జెడ్‌పిటిసి రొంగల పద్మావతి అప్పాజీ, మార్కెటింగ్ కమిటీ చైర్మన్ జంగా వీరవెంకట సుబ్బారెడ్డి శుభాకాంక్షలు తెలిపారు.

'టిడిపి నేతలు బిసి ద్రోహులు'

ప్రజాశక్తి-బిక్కవోలు

తెలుగుదేశం పార్టీ నేతలు బిసి ద్రోహులని రొంగల అప్పాజీ ఆధ్వర్యాన పూలే విగ్రహానికి పాలాభిషేకం చేసి మంగళవారం నిరసన తెలిపారు. అడుగడుగునా బిసిలను మోసం చేస్తూ అధికారాన్ని కోల్పోయిన టిడిపి నేతలు బిసిలకు న్యాయం చేసినట్లు చెప్పడం సిగ్గుచేటన్నారు. దళితులుగా పుట్టాలని ఎవరు కోరుకుంటారు అన్న చంద్రబాబు బిసిగా మాత్రం పుట్టాలనుకుంటారా అని ఎద్దేవా చేశారు. వైసిపి ప్రభుత్వం బిసిలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్‌పిటిసి రొంగల పద్మావతి అప్పాజీ, వైస్ ఎంపిపి బుద్దాల కన్నారావు, భాగ్యలక్ష్మి రామకృష్ణ, గీతా సతీష్ కుమార్, గంగ భవాని, బండారు శివకుమార్ రమ్యశ్రీ, కేతా యేసు రత్నం పాల్గొన్నారు.

సమతామూర్తి అంబేద్కర్‌కు ఘన నివాళి

భారత రాజ్యాంగ నిర్మాత, సామాజిక సమానత్వం కోసం ఎనలేని పోరు సల్పిన డాక్టర్ బిఆర్.అంబేద్కర్ 66వ వర్ధంతి సందర్భంగా మంగళవారం జిల్లావ్యాప్తంగా ఆయనకు ఘనంగా నివాళులర్పించారు.

ప్రజాశక్తి-యంత్రాంగం

కొవ్వూరు రూరల్ హోమ్ మంత్రి తానేటి వనిత క్యాంపు కార్యాలయంలో అంబేద్కర్ చిత్ర పటానికి, మెరక వీధిలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మంత్రి వనిత మాట్లాడుతూ న్యాయశాఖ మంత్రిగా, రాజ్యాంగ శిల్పిగా అంబేద్కర్ చేసిన సేవలను ఆమె కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంఎల్‌సి కోడూరి శివరామకృష్ణ, కొవ్వూరు మున్సిపల్ చైర్పర్సన్ బావన రత్నకుమారి, వైస్ చైర్ పర్సన్ గండ్రోతు అంజలీదేవీ, మాజీ ఎంఎల్‌ఎ టివి.రామారావు, బండి పట్టాభి రామారావు, రుత్తాల భాస్కరరావు, కౌన్సిలర్లు అక్షయ పాత్ర శ్రీనివాస రవీంద్ర, తదితర నాయకులు కార్యక ర్తలు, పాల్గొన్నారు. **రాజమహేంద్రవరం** గోకవరం బస్టాండ్ వద్ద గల అంబేద్కర్ విగ్రహానికి సిపిఎం జిల్లా కార్యదర్శి టి.అరుణ్, నగర కార్యదర్శి బి.పవన్ పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ అంబేద్కర్ అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం జీవితాంతం కృషి చేశారని, కుల వ్యవస్థపై నిరంతరం పోరాడారని గుర్తు చేశారు. ఆయన రూపొందించిన రాజ్యాంగానికి నేడు ముప్పు వాటిల్లిందని, రాజ్యాంగానికి తూట్లు పొడిచే వారు పాలకులుగా ఉన్నారని చెప్పారు. ప్రజలంతా ఐక్యంగా భారత లౌకిక తాత్వాన్ని కాపాడుకోవాలని పిలుపు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు ఎస్ఎస్.మూర్తి, పి.తులసి, బి.పూర్ణిమరాజు, సోమేశ్వరరావు, రాజా, రాంబాబు, అశోక్, రాము, కోటేశ్వర రావు, తాతారావు పాల్గొన్నారు. మోరంపూడిలో అంబేద్కర్ విగ్రహానికి వైసిపి రూరల్ కో ఆర్డినేటర్ చందన నాగేశ్వర్ పూలమాలలు ఘన నివాళులు అర్పించారు. సరిత రాణి, చీర రాజు, బొప్పన సుబ్బారావు, వీర రాఘవరెడ్డి, ఆరే చిన్ని, సుందరపల్లి అనిల్, సరసపల్లి శంకర్, మల్లవరపు అన్వేష్, పెయ్యల రాజేష్, తోడేటి రాజా, మత్సేటి శివ, కెవి.సుబ్బారెడ్డి, లక్ష్మణరావు పాల్గొన్నారు. **నిడదవోలు** కుల నిర్మూలన కోసం ఉద్యమించడమే అంబేద్కర్‌కు ఇచ్చే ఘన నివాళి అని జై భారత్ వేదిక రాష్ట్ర అధ్యక్షుడు పిల్లి డేవిడ్ కుమార్ పిలుపు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రీష్మ కుమార్, ఉర్ల హరికృష్ణ, పిల్లి సురేష్ కుమార్, కాట్రు వీర్రాజు, భద్రం మేడవరపు పాల్గొన్నారు. **కడియం** ఎంపిపి వెలుగుబంటి వెంకట సత్య ప్రసాద్, ఎంపిడిఒ కె.రత్నకుమారి ఆధ్వర్యంలో మండల కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు నివాళులర్పించారు. ఎంఇఒ వి.లజపతిరాయ్, ఎఒ కె.చంద్రరావు, ఇఒపిఆర్‌డి వైవివిఎన్ఎస్.లక్ష్మి, కడియం సర్పంచ్ మోసిగంటి సత్యవతి పాల్గొన్నారు. **ఉండ్రాజవరం** మండలంలోని పలు గ్రామ సచివాలయాల్లో, వివిధ ప్రభుత్వ కార్యాలయాల్లో అంబేద్కరకు నివాళి అర్పించారు. కె.నరేంద్రబాబు, గురజర్ల సత్యనారాయణ, పి.సత్యనారాయణ, లక్ష్మీనరసమ్మ పాల్గొన్నారు. గ్రామంలో సోమవారం రాత్రి ప్రదర్శించిన అంబేద్కర్ నాటకం ప్రదర్శన పలువురిని ఆకట్టుకుంది. నిడదవోలు సిఐ వెంకటేశ్వరరావు, ఎస్ఐ, కె.రామారావు, సర్పంచ్ మెండి వెంకట్రావు, బూరుగుపల్లి సత్యనారాయణ, పోలిమాటి వెంకటనర్సయ్య, కార్సినపు ధనరాజు, కణ్ణి సత్యనారాయణ, మద్రి మహా లక్ష్ముడు, గుమ్మపు చిత్రసేన, పినిపే ముత్యాలు, పిట్టా మహేష్ పాల్గొన్నారు. **సీతానగరం** ముగ్గళ్లలో డిఎస్‌పి కడలి వెంకటేశ్వరరావు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. వెదుళ్ళపల్లి ఉన్నత పాఠశాలలో విద్యార్థుల అవగాహన సమావేశంల మాట్లాడారు. ఎస్ఐ కె.శుభశేఖర్, మట్టాడి వెంకటరమణ, సాదే చంటిబాబు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు. చినకొండేపూడిలో సిపిఐ ఎంఎల్ జిల్లా కార్యదర్శి పలివెల వీరబాబు నివాళులర్పించారు. కోడెల్లి శ్రీను, చిడిపి మణి, చిడిపి తాతారావు, చిడిపి పోసయ్య, పెళ్లికొండ రాజు, గెడ్డం గాండియ్య, బలయోగి పాల్గొన్నారు. **దేవరపల్లి** ఎంఎల్‌ఎ తలారి వెంకట్రావు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. డిగ్రీ పీజీ కళాశాలలో ఒఎన్‌జిసి విశ్రాంత జిఎం భయ్యా లక్ష్మణరావు నివాళులర్పించారు. కరస్పాండెంట్ డి.సువర్ణరాజు మాట్లాడారు. బిఎస్ఐ రాష్ట్ర అధ్యక్షులు బేతాళ సుదర్శనం, సర్పంచ్ అన్నపూర్ణ, కుండా వినాయక విజయ్, మాల మహానాడు జిల్లా కార్యదర్శి టేకుమూడి సోమరాజు పాల్గొన్నారు. **తాళ్లపూడి** గజ్జరం గ్రామ సర్పంచ్ డాక్టర్ గండి రాంబాబు పంచాయతీ వద్ద అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. మండలంలోని పలు గ్రామాల్లో అంబేద్కర్‌కు ఘనంగా నివాళులర్పించారు. రాగోలపల్లి పాఠశాల హెచ్‌ఎం దున్నా దుర్గారావు అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఈతకోట సత్యనారాయణ పాల్గొన్నారు. **ధవళేశ్వరంలో** మోర్త పావనమూర్తి అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో దారా రాధాకృష్ణ, జైకుమార్, బుల్లిరాజు, డిఇ నాగలక్ష్మి, జెఇ చదలవాడ సుధాకర్, జెఇ కాటన్‌రావు, వాసుదేవ్, కడలి ఏడుకొండలు, పుల్లెల శ్రీనివాస్ రావు, వజ్రపు సుబ్రహ్మణ్యం, శాంతి రాజు, అనిల్, అనిల్ కుమార్, వజ్రపు రాములు, వీరాస్వామి పాల్గొన్నారు. **పెరవలి** సెంటర్‌లోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. బిఎస్‌పి రాష్ట్ర కో ఆర్డినేటర్ గుమ్మాపు చిత్రసేన్, తూర్పు గోదావరి జిల్లా ఇన్‌ఛార్జి సిర్రా రాజు, మండల అధ్యక్షుడు బద్దా జాన్, నల్లి రమేష్, చల్లాబత్తుల సత్యనారాయణ, వీరవల్లి సుబ్బారావు, సుబ్బరాజు, కప్పల ఇజ్రాయేల్, పేర్ల చిరంజీవి, సుందర్ సింగ్, సుందర్ రావు, బద్దా శ్యాం, నాగబాబు, పండు పాల్గొన్నారు మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి కె.సీతారామ్‌ప్రసాద్, తీపర్రులో టిడిపి నాయకులు కుందుల సత్యనారాయణ, అజ్జరం పాఠశాలలో హెచ్‌ఎం కందిగొప్ప కాశీవిశ్వనాథం, పైలా భవాని నివాళు లర్పించారు. బొకే వెంకటేశ్వర్లు, పల్లెటి రవికుమార్, ఎంపిడిఒ సింగంశెట్టి రమేష్, నరసింహమూర్తి పాల్గొన్నారు. **గోపాలపురం** పెద్దగూడెం, చెక్ పోస్ట్, హైస్కూల్లో అంబేద్కర్ విగ్రహాలకు పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. **చాగల్లు** మెయిన్ సెంటర్‌లో అంబేద్కర్ విగ్రహానికి పూలదండలు వేసి నివాళులర్పించారు. కప్పల రాజేంద్రప్రసాద్, బహుజన రచయితల వేదిక కన్వీనర్ నేలపూరి రత్నాజీ మాట్లాడారు. గాయకుడు గండి ప్రసాద్, పిల్లి ప్రభాకర్, రత్నరాజు పాల్గొన్నారు.

తాళ్లపూడిలో..

కొవ్వూరులో..

రాజమహేంద్రవరంలో..

కార్టూ'నిజం'

నేతల నేత్రాలన్నీ విలువైన భూములపైనే ఉంటే.. ఇక నిఘాలపై ఏం ఉంటుంది..?

టిడిపి ఆధ్వర్యాన 'ఇదేం ఖర్మ రాష్ట్రానికి'

ప్రజాశక్తి-బిక్కవోలు, దేవరపల్లి

పందలపాక గ్రామంలో 'ఇదేం ఖర్మ - మన రాష్ట్రానికి' కార్యక్రమాన్ని టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి మంగళవారం ప్రారంభించారు. వైసిపి ప్రభుత్వంలో ప్రజలు పడుతున్న ఇబ్బందులపై అభిప్రాయాలు తెలుసుకుని, పార్టీ ఇచ్చిన అభిప్రాయ సేకరణ పత్రంలో వివరాలు సేకరించి, పార్టీ నిర్దేశించిన ఫోన్ నెంబర్ 9261292612కు మిస్డ్ కాల్ ఇవ్వాలని కోరారు. బిక్కవోలులో మహాత్మా జ్యోతిరావ్ పూలే విగ్రహం వద్ద 'ఇదేం ఖర్మ - మన బిసి'లకు కార్యక్రమంలో నిరసన వ్యక్తం చేశారు. పూలే విగ్రహానికి వినతిపత్రం అందించారు. శ్రీను, సూర్యకుమారి, కర్రి శ్రీనివాసరావు, శ్రీరాములు, సూరిబాబు, కృష్ణ, దత్తుడు శ్రీను, రామచంద్రరావు, రాంబాబు, రమణ, వీరభద్రరావు, సిరసపల్లి నాగేశ్వరావు, వెంకట రామారెడ్డి పాల్గొన్నారు. దేవరపల్లి మండలం యర్నగూడంలో టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి మద్దిపాటి వెంకటరాజు పాల్గొని మాట్లాడారు. ఆంద్రు అనిల్, గద్దె వెంకట రామారావు, పెన్మత్స సుబ్బరాజు, యద్దనపూడి బ్రహ్మరాజు, బొల్లిని విజయభాస్కర్ పాల్గొన్నారు.

మంచు దుప్పటిలో పల్లె

ప్రజాశక్తి - ఉండ్రాజవరం, గోపాలపురం

పల్లెల్లో మొత్తం పొగమంచు దుప్పటిలో ఒదిగి పోయింది. ఉదయం ఎనిమిది గంటలైనా వీడని మంచుతో రోడ్లు కానరాక వాహనదారులు హెడ్‌లైట్ల కాంతిలో ప్రయాణించాల్సిన పరిస్థితి ఏర్పడింది. చలికాలం ప్రారంభమైన తర్వాత మొదటిసారిగా మంగళవారం అధికంగా మంచు వర్షంలా కురవడంతో ప్రజలు బయటకెళ్లలేక ఇళ్లకే పరిమితమయ్యారు. గోపాలపురంలో మంగళవారం దట్టమైన పొగ మంచు కమ్ముకోవడంతో ప్రజలు ఇబ్బందుల పాలయ్యారు.



ఉండ్రాజవరంలో..

9న ప్రాంగణ నియామకాలు

కొవ్వూరు రూరల్ : కొవ్వూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో డిసెంబర్ 9న ఎపి స్కిల్ డెవలప్‌మెంట్ సంస్థ, ఎంప్లాయ్‌మెంట్ ఎక్సేంజ్ ఆధ్వర్యంలో ప్రాంగణ నియమకాలు నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపల్ ప్రొఫెసర్ జె.సునీత తెలిపారు. అరబిందో ఫార్మా, జిఎస్ఎల్ విద్యా సంస్థలు, రాన్‌స్టాడ్, రేడియంట్ అప్లయన్సెస్, ఎలక్ట్రానిక్స్ ప్రైవేట్ లిమిటెడ్, వరుణ్ మోటార్స్, క్వ్యస్ కార్ప్ లిమిటెడ్, మోహన్ స్పింటెక్స్ ఇండియా లిమిటెడ్, అపోలో ఫార్మసీ, డెక్కన్ ఫైన్ కెమికల్స్, ప్రైవేట్ లిమిటెడ్, బిన్నీ మొబైల్స్, మెడ్‌ప్లస్ ఫార్మసీ, ముత్తూట్ ఫైనాన్స్, అనంతలక్ష్మి స్పిన్నింగ్స్, డిమార్ట్ పాల్గొంటాయన్నారు.

ఘనంగా వికలాంగుల దినోత్సవం

సీతానగరం : ఎంఇఒ స్వామి నాయక్ ఆధ్వర్యంలో స్థానిక భవిత సెంటర్‌లో అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హెచ్‌ఎం భాస్కరరావు విద్యార్థుల చేత కేక్ కటింగ్ చేయించారు. ఎంపిపి గుర్రాల జోత్స్న విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ పెదపాటి రమేష్ బాబు, సీతానగరం సర్పంచ్ కొండ్రపు ముత్యాలు, సొసైటీ చైర్మన్ మట్టా వీరబోగ వసంతరావు, వైసిపి మండల కన్వీనర్ గంటా శ్రీనివాసరావు, ప్రధానోపాధ్యాయులు భాస్కరరావు ఐఇఆర్‌టి టీచర్లు బేగం, రమణ, చంటిబాబు, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు జవాబు పత్రాలివ్వాలి

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం

ఫార్మేటివ్-2 పరీక్షలు ముగిసినందున, జవాబు పత్రాలను నిర్ణీత సమయంలో దిద్ది విద్యార్థులకు ఇవ్వాలని అర్బన్ రేంజ్ డిఐ బి.దిలీప్ కుమార్ హెచ్‌ఎంలను ఆదేశించారు. స్థానిక నాగరాజా నగరపాలక సంస్థ ఉన్నత పాఠశాలను మంగళవారం ఆయన సందర్శించారు. పదో తరగతి విద్యార్థుల ఫార్మేటివ్-2 జవాబు పత్రాలను ఆయన పరిశీలించారు. ఉపాధ్యాయుల జవాబు పత్రాలను విద్యార్థులకు అందజేశారు. జవాబులు రాసే విధానంలో విద్యార్థి చేసిన ఏయే తప్పుల వల్ల మార్కులు తగ్గాయో వివరించాలన్నారు. తగు సూచనలు అందచేయాలన్నారు.

సైనిక కుటుంబాలకు అండగా నిలవాలి

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం

దేశ సరిహద్దుల్లో ధైర్యంగా పోరాడిన అమరవీరులు, సైనికుల కుటుంబాలకు అండగా నిలిచేందుకు ఏటా డిసెంబర్ 7న సాయుధ దళాల పతాక దినోత్సవం జరపుకుంటున్నామని కలెక్టర్ కె.మాధవీలత పేర్కొన్నారు. మంగళవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో ఫ్లాగ్ డేను పురస్కరించుకుని కలెక్టర్ విరాళం అందించారు. సైనిక కుటుంబాలను, సైనిక దళాల వితంతువులు, పిల్లల కోసం మనకు తోచిన రీతిలో స్పందించి సహాయం చేసే అవకాశం ఉందన్నారు. విరాళాలు ఇచ్చేవారు జిల్లా సైనిక్ సంక్షేమ అధికారి, స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా, జిల్లా పరిషత్ శాఖ బ్యాంకు ఖాతా 62064060623, ఐఎఫ్ఎస్‌సి కోడ్ SBI-NOO20974, ఎంఐసిఆర్ కోడ్ 533002028కు నేరుగా తమ విరాళాలు అందించవచ్చని తెలిపారు. జిల్లా సైనిక్ సంక్షేమ అధికారి కెప్టెన్ డాక్టర్ పి.సత్య ప్రసాద్ వివరాలు తెలిపారు.

పేకాట ఆడుతున్న నలుగురు అరెస్ట్

ప్రజాశక్తి-కపిలేశ్వరపురం

మండలంలోని నిడసనమెట్ట శివారులో పేకాట ఆడుతున్న నలుగురు వ్యక్తులను అంగర పోలీసులు అరెస్టు చేశారు. ఈ వివరాలను మంగళవారం వెల్లడించారు. ఈ నెల 5న నిడసనమెట్ట శివారులో పేకాట ఆడుతున్నట్లు సమాచారం అందడంతో పోలీసులు దాడి చేశారు. ఈ దాడిలో రాయవరం మండలం సోమేశ్వరానికి చెందిన దొంతంశెట్టి పోసియ్య, దొంతంశెట్టి శ్రీనివాస్, మండపేట మండలం మారేడుబాకకు చెందిన చోడి నాగరాజు, కడియపులంకకు చెందిన ఈతి శ్రీనివాస్‌లను అరెస్టు చేశామని తెలిపారు. మరికొందరు పరారయ్యారన్నారు. నిందితుల నుంచి రూ.19,650 నగదును, 5 సెల్ ఫోన్లు, 5 బైకులను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేశామని తెలిపారు.

చెట్టు నరికివేతపై కేసు నమోదు

ప్రజాశక్తి - కపిలేశ్వరపురం

ఎలాంటి అనుమతులు లేకుండా దేవస్థానం చెట్టు నరికివేతపై సోమవారం అంగర పోలీసులు కేసు నమోదు చేశారు. మండలంలోని పడమర ఖండ్రిక శ్రీ ఖణ్ణలింగేశ్వర స్వామి ఆలయ పరిధిలోని చంద్ర చెట్టును అనుమతి లేకుండా పసుమర్తి వీరభద్రరావు చెప్పడంతో కపిలేశ్వరపురం గ్రామానికి చెందిన కుడుపూడి సత్యనారాయణ నరికి వేశాడు. నరికిన చెట్టు భాగాలను తన ట్రాక్టర్ పై చల్లాబత్తుల ధనరాజు తరలించారు. దీనిపై ఇఒ రామలింగం ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు

కళ్యాణ మండపం స్థలం కబ్జా అవాస్తవం

ప్రజాశక్తి - రామచంద్రపురం

ద్రాక్షారామంలోని కాపు కళ్యాణ మండపానికి సంబంధించిన భూమిని ఎంఎల్‌సి తోట త్రిమూర్తులు కబ్జా చేశారని వేగుళ్ల లీలాకృష్ణ చేసిన ఆరోపణలు అవాస్తవమని కాపు సంఘం నాయకులు అన్నారు. ద్రాక్షారంలోని కళ్యాణ మండపం స్థలంలో మంగళవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాగాపు అమ్మిరాజు మాట్లాడారు. వాస్తవాలు తెలుసుకోకుండా లీలాకృష్ణ ఇలాంటి ఆరోపణలు చేయడం తగదన్నారు. కాపు వన సమారాధనలో కళ్యాణ మంటపం నిర్మాణానికి తాను ఎప్పుడూ సిద్ధమని ఎంఎల్‌సి తోట త్రిమూర్తులు ప్రకటించిన విషయాన్ని గుర్తు చేశారు. వాస్తు సరిగా లేకపోవడంతో మండపం నిర్మాణం ఆలస్యమైందన్నారు. పెమరెడ్డి మురళీకృష్ణ మాట్లాడుతూ కాపులు సొంత వ్యవహారాల్లో లీలాకృష్ణ జోక్యం చేసుకుంటే ఊరుకోబోమన్నారు. ఆరోపణలు వెనక్కి తీసుకోకుండా ఉంటే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు. సర్పంచ్ అనిశెట్టి రామకృష్ణ మాట్లాడుతూ లీలాకృష్ణా ఆరోపణలు అవాస్తవమని అతను క్షమాపణ చెప్పకుంటే వచ్చే ఎన్నికల్లో తిరగనివ్వకుండా అడ్డుకుంటామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో సంఘ నాయకులు చింతపల్లి వీరభద్రరావు, రావూరి సుబ్రహ్మణ్యం, జడ్‌పిటిసి సభ్యులు మేర్నీడి వెంకటేశ్వరరావు, అన్నయ్యపేట సర్పంచ్ పెమిరెడ్డి దొరబాబు తదితరులు పాల్గొన్నారు.

బిసిల సభను జయప్రదం చేయాలి

ప్రజాశక్తి -ముమ్మిడివరం

విజయవాడలో జరిగే బిసిల సభను జయప్రదం చేయాలని వైసిపి పట్టణ అధ్యక్షులు బొంతు సత్యశ్రీనివాస్ కోరారు. మంగళవారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పార్టీకి బిసిలే వెన్నుముఖ అన్నారు. ముఖ్యమంత్రి జగన్ పాల్గొనే ఈ సభను జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో సొసైటీ అధ్యక్షులు దొమ్మేటి అప్పారావు, వైస్ చైర్మన్ రెడ్డి హేమసుందరి, శ్రీమన్నారాయణ కౌన్సిలర్లు గంజా శ్రీను, డాక్టర్ పాణి రాయుడుచిన్న, కాండ్రేగుల త్రిమూర్తులు, వైసిపి పట్టణ బిసి సెల్ నాయకులు ఎస్.సురేష్ తదితరులు పాల్గొన్నారు.

1.36 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

తూర్పుగోదావరి జిల్లాలో మంగళవారం సాయంత్రం నాటికి 1,36,471 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశామని జెసి ఎన్.భరత్‌తేజ్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఖరీఫ్‌లో 3.23 లక్షల మెట్రిక్ టన్నులు ధాన్యం సేకరణ లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. ఇప్పటి వరకూ 26,416 మంది రైతుల నుంచి ధాన్యం సేకరించామని తెలిపారు. రైతుల బ్యాంకు ఖాతాలకు రూ.33.33 కోట్లు జమ చేసినట్లు పేర్కొన్నారు. ధాన్యం కొనుగోలు చేసిన 21 రోజుల్లోనే డబ్బులు చెల్లిస్తున్నామని తెలిపారు. ధాన్యంలో తేమ 17 శాతం ఉండేలా చూసుకోవాలని రైతులకు సూచించరు. గన్నీ బ్యాగ్స్ వినియోగ ఛార్జీలు రూ.3.39, హమాలీ ఛార్జీలు క్వింటాకు రూ.22, రవాణా ఛార్జీలు ప్రభుత్వమే చెల్లిస్తుందన్నారు. కొనుగోలులో ఏవైనా సందేహాలుంటే జిల్లా కార్యాలయం 8309487151, లేదా 08832940788 నెంబర్‌లను సంప్రదించాలన్నారు.

ధాన్యం కొనుగోలులో ఆర్‌డిఒ కృషి అభినందనీయం

ప్రజాశక్తి - ఆలమూరు

ధాన్యం కొనుగోలులో ఆర్‌డిఒ ముక్కంటి కృషి అభినందనీయమని గుమ్మిలేరు సర్పంచ్ గుణ్ణం రాంబాబు అన్నారు. మంగళవారం కొత్తపేట రెవెన్యూ కార్యాలయంలో ఈ మేరకు ఆర్‌డిఒను అభినందించి జ్ఞాపికను బహూకరించారు. సారా పంటను రైతుల నుంచి గిట్టుబాటు ధరకు కొనుగోలు చేసి సకాలంలో డబ్బులు జమ చేశారని రాంబాబు తెలిపారు. ఆర్‌డిఒ కృషి తోనే ఇది సాధ్యమైందన్నారు. అలాగే తహశీల్దార్ జి.లక్ష్మీపతి, ఎఒ లక్ష్మీలావణ్య, డిటి జానకిరాఘవ, ఆర్‌బికెల సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.

మహిళా రక్షణ చట్టాలపై అవగాహన

ప్రజాశక్తి - గండేపల్లి

సూరంపాలెం ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాల ఇంటర్నల్ కమిటీ సెల్ ఆధ్వర్యంలో ప్రిన్సిపల్ డాక్టర్ ఎం.శ్రీనివాసరెడ్డి అధ్యక్షతన మహిళా రక్షణ చట్టాలపై అవగాహనా సదస్సు మంగళవారం నిర్వహించారు. ఈ సదస్సుకు న్యాయవాది జి.సునీల్‌కాంత్‌కుమార్, ఎ.దుర్గాదేవి ముఖ్యఅతిథులుగా విచ్చేశారు. విద్యార్థులకు ఆయా చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ స్వరూప, డాక్టర్ కృష్ణవేణి, డీన్ డాక్టర్ ఎస్.రమాశ్రీ, డాక్టర్ జెడి.వెంకటేష్, వివిధ విభాగాల అధిపతులు, అధ్యాపక సిబ్బంది పాల్గొన్నారు.

నాడు-నేడుతో పాఠశాలల అభివృద్ధి

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

నాడు-నేడు పథకం ద్వారా రూ.25.59 కోట్ల ఖర్చుతో వివిధ పాఠశాలలను అభివృద్ధి చేస్తున్నట్లు కాకినాడ నగరపాలక సంస్థ కమిషనర్ కె.రమేష్ చెప్పారు. ఈ పనుల ప్రగతిపై ఆయన ఇంజనీరింగ్ అధికారులతో మంగళవారం సాయంత్రం సమీక్షించారు. కాకినాడలో 49 పాఠశాలల్లో 61 తరగతి గదుల్లో వివిధ అభివృద్ధి పనులు మంజూరైనట్టు కమిషనర్ చెప్పారు. మంజూరైన అభివృద్ధి పనులకు సంబంధించి ప్రభుత్వం రూ.4కోట్లు రివాల్వింగ్ ఫండ్‌ను విడుదల చేసిందన్నారు. విడుదలైన నిధులతో ప్రతిపాదిత పనులను 15 రోజుల్లో పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో నగరపాలక సంస్థ ఎస్ఇ పి.సత్యకుమారి, స్మార్ట్‌సిటీ ఎస్ఇ పి.వెంకటరావు, పలువురు డిఇలు, ఎఇలు, అధికారులు పాల్గొన్నారు.

హాస్టల్స్‌ను సందర్శించిన రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్

ప్రజాశక్తి - కాకినాడ

-ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ సిహెచ్.విజయప్రతాపరెడ్డి, సభ్యులు జె.కృష్ణకిరణ్ మంగళవారంజగన్నాథపురం ప్రభుత్వ బిసి బాలికల వసతి గృహం నెం-1, ప్రభుత్వ బిసి కళాశాల బాలికల వసతిగృహం, ప్రభుత్వ ఎస్‌సి వసతి గృహాలను సందర్శించారు. అనంతరం ప్రభుత్వ బిసి బాలికల వసతి గృహం నెం-1 ప్రాంగణంలో ఈ మూడు హాస్టళ్ల విద్యార్థులతో సమవేశం నిర్వహించారు. మెనూ, ఇతర సౌకర్యాలు, సమస్యలపై విద్యార్థినులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలు, ప్రోత్సాహకాలను సద్వినియోగం చేసు కుంటూ చక్కగా చదువుకుని ఉన్నత లక్ష్యాలను అందుకోవాలని విద్యార్థులకు సూచించారు.

పరిశోధనలకు ప్రాధాన్యత ఇవ్వాలి

రాష్ట్ర ఉన్నత విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శ్యామలరావు

సమీక్షా సమావేశం నిర్వహిస్తున్న ప్రిన్సిపల్ సెక్రటరీ శ్యామలరావు

ప్రజాశక్తి - కాకినాడ

యూనివర్సిటీలో పరిశోధనలకు ప్రాధాన్యత ఇవ్వాలని రాష్ట్ర ఉన్నత విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ జె.శ్యామలరావు ఆదేశించారు. జెఎన్‌టియులో చేపడుతున్న కార్యక్రమాలపై విసి కాన్ఫరెన్స్ హాల్లో విసి జివిఆర్.ప్రసాదరాజు, యూనివర్శిటీ డైరెక్టర్లు, ప్రిన్సిపల్స్‌తో ఆయన మంగళవారం సమీక్ష నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ జెఎన్‌టియుకె పరిధిలోని అనుబంధ కళాశాలలు గుర్తింపు ప్రక్రియ పూర్తి పారదర్శకంగా నిర్వహించడం అభినందనీయమన్నారు. అనుబంధ కళాశాలల నుంచి పెండింగ్ బకాయి వసూలుపై అధికారులను అభినందించారు. నూతన జాతీయ విధానానికి అనుగుణంగా 2023-24లో మరింత పకడ్బందీగా యుజి, పిజి కోర్సుల పాఠ్య ప్రణాళికను రూపొందించాలన్నారు. విదేశీ విశ్వవిద్యాలయాలతో చేసుకున్న ఒప్పందాలను అనుసరించి కోర్సులను మరింత బలోపేతం చేయాలన్నారు. ఇక్కడి నుంచే కాకుండా విదేశీ విశ్వవిద్యాలయాల నుంచి కూడా విద్యార్థులు జెఎన్‌టియుకెలో చేరేలా తగిన చర్యలు చేపట్టాలన్నారు. పరీక్షల విభాగానికి స్పాట్ ఎవాల్యుయేషన్ మోనిటరింగ్ సిస్టము, పిహెచ్‌డి ఆన్‌లైన్ ట్రాకింగ్ సిస్టమ్‌ను మరింత పారదర్శకంగా నిర్వహించాలన్నారు. ప్రభుత్వంపై ఆధారపడకుండా స్వీయ ప్రాజెక్టు, కన్సల్టెన్సీ వ్యవస్థలను మరింత బలోపేతం చేసుకుని ఆర్థిక అవరోధాలను అధిగమించాలన్నారు. యూనివర్శిటీ, నరసారావుపేటలోని యుసిఇఎన్ కళాశాలలో చేపడుతున్న భవన నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. అనంతరం అలూమినీ ఆడిటోరియంలో టీచింగ్, నాన్ టీచింగ్ సిబ్బంది, కాంట్రాక్ట్ అధ్యాపకులతో సమీక్ష నిర్వహించారు. అనంతరం పలు విభాగాలను ఆయన పరిశీలించారు. ఈ కార్యక్రమంలో రెక్టార్ కెవి.రమణ, రిజిస్ట్రార్ ఎల్. సుమలత, జెఎన్‌టియుజివి రిజిస్ట్రార్ జి.స్వామినాయుడు, ఒఎస్‌డి డి.కోటేశ్వరరావు, డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

క్విజ్ పోటీలతో ప్రతిభ వెలికితీత



విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతున్న కలెక్టర్ మాధవీలత

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

విద్యార్థుల్లో దాగిఉన్న ప్రతిభను వెలికి తీసేందుకు క్విజ్ పోటీలు ఉపయోగపడతాయని కలెక్టర్ డాక్టర్ కె.మాధవీలత అన్నారు. మంగళవారం ఆనం కళాకేంద్రంలో రిలయన్స్ ఫౌండర్ చైర్మన్ ధీరుబాయ్ అంబానీ జయంతి సందర్భంగా విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించారు. దీనికి కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ప్రతిభను చాటుకునేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఉపయుక్తంగా ఉంటాయన్నారు. 10 ఏళ్లుగా ఈ పోటీలను నిర్వహిస్తున్న రిలయన్స్ యాజమాన్యాన్ని అభినందించారు. పోటీ సమాజంలో ప్రతి విద్యార్థి జనరల్ నాలెడ్జ్‌ను పెంపొందించుకోవాలన్నారు. సబ్జెక్టులు వారీ ఆయా శాస్త్రాలను తెలుసుకునేందుకు పుస్తక పఠనం ఎంతో అవసరమన్నారు. జిల్లాలోని 160 ఉన్నత పాఠశాలల నుంచి 640 విద్యార్థులు ఈ పోటీల్లో పాల్గొన్నారు. విజేతలకు డిఇఒ ఎస్.అబ్రహాం బహుమతులు అందించారు. మండపేటలకు చెందిన గౌతమి మున్సిపల్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఎస్.నీహారిక, టి.హరీష్ విజేతలుగా నిలిచారు. వీరికి రూ.32 వేల విలువైన రెండు ల్యాప్‌ట్యాప్‌లను అందించారు. ద్వితీయ స్థానంలో నిలిచిన కాతేరు జడ్‌పిహెచ్‌ఎస్ విద్యార్థులు టి.విజయ్, జి.నవీన్‌లకు రెండు ట్యాబ్‌లను అందించారు. తతీయ స్థానంలో నిలిచిన 8 మంది విద్యార్థులకు సైకిళ్లను, జనరల్ నాలెడ్జ్‌లో ప్రతిభ చూపిన 50 మందికి వాటర్ బాటిల్స్, మొత్తం క్విజ్ పోటీలో పాల్గొన్న 640 మంది విద్యార్థులకు ఎగ్జామినేషన్ ప్యాడ్స్, సర్టిఫికేట్స్ అందించారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన విద్యార్థులకు రవాణా ఛార్జీలు అందించారు. ఈ కార్యక్రమంలో రిలయన్స్ సంస్థ ప్రతినిధులు హెచ్ఆర్ హెడ్ వి.శ్రీనివాసరావు, సిఎస్ఆర్ హెడ్ పి.సుబ్రహ్మణ్యం, ఉద్యోగులు ఐ.సత్యశ్రీనివాస్, పి.వెంకట్రావు, ఎం.శ్రీనివాసరావు, ఎ.కృష్ణారావు, ఎస్.కృష్ణమూర్తి, ఎమ్‌డి హుస్సేన్ పాల్గొన్నారు.

భవిష్యత్తు అంతా కంప్యూటర్ మయం

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

భవిష్యత్తు అంతా కంప్యూటర్‌పైనే ఆధారపడి ఉంటుందని అశ్వ ఇన్ఫో సొల్యూషన్స్ మేనేజింగ్ డైరెక్టర్ ఎం.అవినాష్‌బాబు అన్నారు. సోమవారం ఎస్‌కెవిటి ప్రభుత్వ డిగ్రీ కళాశాల కంప్యూటర్ విభాగం, అశ్వ ఇన్ఫోసిస్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంయుక్త నిర్వహణలో వర్క్ షాప్ నిర్వహించారు. తొలుత అంబేద్కర్ చిత్రపటానికి విద్యార్థులు, అధ్యాపకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ వర్క్‌షాపునకు అవినాష్‌బాబు గౌరవ అతిథిగా హాజరై మాట్లాడారు. ఆధునికతలో భాగంగా ప్రపంచం మరింత వేగవంతంగా మారుతుందన్నారు. దానికి తగ్గట్టుగా కోర్సుల్లో కూడా అనేక మార్పులు వస్తున్నాయని తెలిపారు. ప్రిన్సిపల్ డాక్టర్ రాజబాబు మాట్లాడుతూ మారుతున్న సమాజానికి తగ్గట్టుగా విద్యార్థులు కూడా అందుకు అనువైన కంప్యూటర్ కోర్సుల్లో పరిజ్ఞానం సంపాదించాలన్నారు. ఈ కార్యక్రమంలో కంప్యూటర్ శాఖాధిపతి కె.శారద మాట్లాడుతూ త్వరలోనే విద్యార్థులకు ఉపయోగకరమైన సర్టిఫికెట్ కోర్సులు ప్రారంభిస్తామన్నారు. కంప్యూటర్ రిసోర్స్ పర్సన్ వి.విద్యాసాగర్ మాట్లాడుతూ విద్యార్థులకు టెక్నాలజీ పరంగా వస్తున్న మార్పులుపై పిపిటి ద్వారా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు గొల్ల శరత్‌బాబు, జివి.రమణ, కెవి.రాజేష్ తదిరులు పాల్గొన్నారు. కెబిఆర్ అంబేద్కర్ కార్యక్రమాన్ని పర్యవేక్షించారు.

హ్యాండ్ బాల్ విజేత గుంటూరు

ముగిసిన బాలికల హ్యాండ్‌బాల్ రాష్ట్ర స్థాయి పోటీలు

ట్రోఫీతో గుంటూరు జట్టు

ప్రజాశక్తి - సామర్లకోట

కాకినాడ జిల్లా సామర్లకోట ప్రభుత్వ జూనియర్ కళాశాల గ్రౌండ్‌లో రెండు రోజులుగా నిర్వహించిన బాలికల హ్యాండ్‌బాల్ పోటీల్లో గుంటూరు జట్టు విజయం సాధించింది. క్యాంపు ఫైర్, నృత్యాలతో క్రీడాకారులు ముగింపు ఉత్సవాల్లో పాల్గొన్నారు. ఫైనల్స్‌లో నంధ్యాల, గుంటూరు జిల్లాల జట్లు పోటీ పడ్డాయి. నంధ్యాలపై 5 పాయింట్ల తేడాతో గుంటూరు జట్టు విజయం సాధించింది. ద్వితీయ స్థానంలో నంద్యాల, తృతీయ స్థానంలో నెల్లూరు, నాల్గవ స్థానంలో పశ్చిమగోదావరి జిల్లాల జట్లు నిలిచాయి. విజేతలకు ముఖ్యఅతిథులు ఎపి ఒలింపిక్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ కె.పద్మనాభం, రాష్ట్ర హ్యాండ్‌బాల్ కార్యదర్శి ఆంజనేయులు, మున్సిపల్ చైర్మన్ గంగిరెడ్డి అరుణ, వైస్‌చైర్మన్ గోకిన సుమిత్రదేవి, మున్సిపల్ కమిషనర్ నయీమ్ అహ్మద్ బహుమతులను అందజేశారు. రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ దవులూరి దొరబాబు సోమవారం రాత్రి క్యాంప్ ఫైర్‌ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్మిక సంఘం అధ్యక్షులు దవులూరి సుబ్బారావు, స్థానిక మున్సిపల్ కౌన్సిలర్ పాలిక కుసుమ చంటిబాబు, కో ఆప్షన్ సభ్యులు సల్లూరి కళ్యాణ్, పీడీ సునీల్ దేశాయి, టివిఎస్.రంగారావు, ఎండివి.ప్రసాద్, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రెటరీ పి.లక్ష్మణరావు, అన్ని జిల్లాలకు చెందిన పిఇటిలు, క్రీడాకారులు పాల్గొన్నారు.

IN THE COURT OF THE 4TH ADDL. DISTRICT & SESSIONS JUDGE : KAKINADA
A.S. No. 97/2019

Between:
VAKADA NAGA LAKSHMI ...Appellant
and
S. ANUPAMA & OTHERS ...Respondents

Respondents:
R2) GANTASALA PARVATHAMMA
W/o. Satyanarayana Murthy,
D.No. 16-23-34, Dairy Farm Center
Sambamurthy Nagar, Kakinada.
R3) KADIMISETTI VENKATESWARA RAO
S/o. Someswara Rao,
D.No. 16-23-31, Dairy Farm Center
Sambamurthy Nagar, Kakinada.

పై నెంబరు అప్పీలులో మీకు కోర్టువారు ఎన్నిసార్లు నోటీసులు జారీచేసినప్పటికీ మీరు తీసుకునియుండలేదు. కావున మీ హాజరు నిమిత్తం కోర్టువారు **ది. 27-12-2022** తేదీనాటికి వాయిదా వేసియున్నారు. ఆ రోజున **ఉదయం గం. 10-30 ని॥లకు** మీరు స్వయముగా కానీ, ప్లీడరు గారి ద్వారా కానీ హాజరయ్యి ఆక్షేపణలు ఉన్న ఎడల తెలుపుకొనవచ్చును. లేని ఎడల మీకు ఎటువంటి ఆక్షేపణలు లేవని భావించి వీ పరోక్షమున తీర్మానించెదరు.

అద్దేపల్లి మురళీధర్
అప్పిలెంట్ తరపు అడ్వకేట్
కాకినాడ. ప్రతాప్ నగర్, కాకినాడ
ది.06-12-2022 సెల్: 9849170270

ఒరిజినల్ దస్తావేజులు పోయినవి

నా క్లయింట్లు **1. శ్రీమతి సింహాద్రి శ్రీదేవి,** W/o. లేటు సత్యనారాయణమూర్తి, **2. సింహాద్రి మణికంఠ స్వామి,** S/o. లేటు సత్యనారాయణ మూర్తి, **3. సింహాద్రి నాగేంద్రబాబు,** S/o. లేటు సత్యనారాయణ మూర్తి, R/o. చిన్నాయిగూడెం, దేవరపల్లి మండలం నివసిస్తున్న నా క్లయింట్లు యొక్క ఒరిజినల్ దస్తావేజులు **1. డాక్యుమెంటు నెం. 2028/2009,** Dt. 24-6-2009, R.S. No. 589, Ac. 10.81 తాలూకు విక్రయ అగ్రిమెంటుతో కూడిన GPA దస్తావేజు, **2. డాక్యుమెంటు నెం. 1711/2010,** Dt. 21-4-2010, R.S. No. 589/1 లో Ac. 5.00 తాలూకు విక్రయ దస్తావేజు, **3. డాక్యుమెంటు నెం. 1712/2010,** Dt. 21-4-2010, R.S. No. 589/1 లో Ac. 5.81 cents విక్రయ దస్తావేజు వెరశి పై మూడు ఒరిజినల్ దస్తావేజులు పై వారులు ముగ్గురు ది. 28-11-2022వ తేదీన చిన్నాయిగూడెం నుండి దేవరపల్లి బ్యాంకు పనిపై ఆటోలో వెళ్ళగా ఆటో దిగి చూసుకోగా సదరు డాక్యుమెంట్స్ కవరు కనబడలేదు. నా క్లయింట్లు ముగ్గురు మరియు ఆటో డ్రైవర్ కలిసి వెతికినాను. కనిపించి యుండలేదు. కావునా సదరు కవరు దొరికినవారు ఈక్రింది అడ్రస్సుకు తెలియపర్చ వలసిందిగా కోరుచున్నాను.

టి.ప్రభాకరరావు, B.A., B.L.,
అడ్వకేట్, కొవ్వూరు
సెల్: 98487 29919

'ఉపాధి' పనులను సక్రమంగా నిర్వహించాలి

ప్రజాశక్తి - గండేపల్లి

ఉపాధి పనులను సక్రమంగా నిర్వహించాలని అధికారులు ఆదేశించారు. మండలంలో 18 పంచాయతీల్లో జరిగిన ఎన్ఆర్ఇజిఎస్‌కు సంబంధించిన పనుల సామాజిక తనిఖీలపై సమావేశాన్ని నిర్వహించారు. దానిలో భాగంగా ఎంపిపి సిహెచ్. దొరబాబు, ఎంపిడిఒ రామన్, పీడీ వెంకటలక్ష్మి ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథిగా అంబుడ్స్‌మెన్ ఎం.జ్యోతి హాజరయ్యారు. ప్రతి గ్రామానికి సంబంధించిన ఫీల్డ్ అసిస్టెంట్లు చేసిన పనులు, చేయాల్సిన పనులను వివరించారు. మండలంలో ఎక్కువగా నాటిన మొక్కలను సరైన రీతిలో పెంచాలని పీడీ అడపా వెంకటలక్ష్మి సూచించారు. ప్రతి ఒక్కరూ సక్రమంగా విధులు నిర్వహించాలని ఎపిఒ గంగాభవాని, ఎన్ఆర్జిఎస్ సిబ్బంది ఫీల్డ్ అసిస్టెంట్లకు సూచించారు. మండలంలో రూ.27 కోట్ల విలువైన పనులు జరిగాయని, సుమారు రూ.45 వేలకు పైగా రికవరీ చేశామన్నారు. అప్రమత్తంగా పనిచేసి ఉపాధి కూలీలకు హాజరు తదితర అంశాలపై తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు. వాలంటీర్లుగా పనిచేసే వారు వారానికి మూడు రోజులు మాత్రమే ఉపాధి పనికి రావాలన్నారు. అంతకంటే ఎక్కువ రోజులు వస్తే పనులు ఇవ్వబోమన్నారు. ఎర్రంపాలెంలో ఇద్దరు పేర్లు కలిసి ఉండడంతో ఒకరికి రావాల్సిన డబ్బులుమరొకరికి ఇవ్వడంపై వెంటనే చర్యలు తీసుకోవాలన్నారు. ఆ మొత్తాన్ని రికవరీ చేయాలని సంబంధిత సిబ్బందికి సూచించారు. ఈ సమావేశంలో ఎపిఒ గంగాభవాని, పిఆర్‌జెఇ.శ్రీనివాస్ సంబంధిత అధికారులు, పంచాయతీ కార్యదర్శులు పోతుల శిరీష, తరంగణి, ఎన్ఆర్ఈఎస్ ఈసీ రమేష్, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

పైడా కళాశాలలో ఉత్సాహంగా ఆక్వాటెరేన్

ప్రజాశక్తి - తాళ్లరేవు

పైడా కళాశాలలో ఆక్వాటెరేన్ 2కె22 కార్యక్రమం మంగళవారం ఘనంగా ప్రారంభమైంది. పటవల పైడా విద్యా సంస్థలో రెండు రోజులపాటు పైడా విద్యా సంస్థలు, మత్స్యశాఖ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపల్ సూర్య ప్రకాష్ తెలిపారు. ఈ సందర్భంగా పైడా విద్యాసంస్థల సెక్రటరీ నిత్యశ్రీరామ్ మాట్లాడుతూ కళాశాలతో పాటు రెండు జిల్లాల్లోని సుమారు వెయ్యి మంది విద్యార్థులు ఈ ఆక్వాటెరన్‌లో పాల్గొంటున్నారని తెలిపారు. ఆక్వా కల్చర్ సాగు చేస్తున్న రైతాంగంతో విద్యార్థులు చర్చించనున్నట్లు పేర్కొన్నారు. పరిసర ప్రాంతాల రైతులకు చేపలు రొయ్యల సాగుపై అవగాహన కల్పించేందుకు, వివిధ శాస్త్రవేత్తల ద్వారా సాగులో మెలకువలు తెలిపేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. దీంట్లో భాగంగా పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా విద్యార్థులకు హెచ్‌ఒడి సతీష్ అవగాహన కల్పించారు. కళాశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన వివిధ రకాల చేపలు, రొయ్యలు వంటకాలు ప్రదర్శన విశేషంగా ఆకట్టుకుంది. రొయ్యలు, చేపల పెంపకం, ఉపయోగించే ఫీడ్, యాంటీబయోటిక్స్ లేకుండా ప్రోబయోటిక్స్ ఉపయోగం అవగాహన కల్పిస్తూ ఏర్పాటుచేసిన ప్రదర్శన అందరినీ ఆకర్షించాయి. ఈ ప్రదర్శనను పైడా కళాశాల కరెస్పాండెంట్ పైడా శ్రీరామ్, సెక్రటరీ నిత్య శ్రీరామ్, పైడా కళాశాల డీన్ వీరభద్రరావు, ఫిషరీస్ హెచ్‌ఒడి. సతీష్ సందర్శించారు. కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మహారాజశ్రీ తూ॥గో॥జిల్లా పెద్దాపురం సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

ఐ.పి.నెం. 15/2022

బిట్వీన్:
తాడ్డి సోమరాజు ...పిటీషనర్
అండ్
బండారు ముత్యాలమ్మ వగైరాలు ...రెస్పాండెంట్లు

రెస్పాండెంట్లు:
R-1: బండారు ముత్యాలమ్మ, భర్త: వెంకట సుబ్బారావు, వయస్సు 48 సం॥లు, బిజినెస్, పేటపల్లెం, మొగల్తూరు మండలం.
R-2: కందాల పెద్దిరాజు, తండ్రి: వెంకట ముత్యం, వయస్సు 65 సం॥లు, గొల్లగూడెం, మొగల్తూరు మండలం.
R-3: చెన్నశెట్టి సత్యవతి, భర్త: నాగేశ్వరరావు, వయస్సు 56 సం॥లు, మహదేవపట్నం గ్రామం, ఉండి మండలం.
R-4: జంపన లక్ష్మి, భర్త: సూర్యం, వయస్సు 50 సం॥లు, దుంపగడప గ్రామం, ఆకివీడు మండలం.
R-5: అంగర ధనమ్మ, భర్త: సత్యనారాయణ, వయస్సు 45 సం॥లు, దుంపగడప గ్రామం, ఆకివీడు మండలం.
R-6: పిన్నంరాజు కుమారి, భర్త: ప్రసాద్ రాజు, వయస్సు 50 సం॥లు, దుంపగడప గ్రామం, ఆకివీడు మండలం.
R-7: పిన్నమరాజు బలరామరాజు, తండ్రి: వెంకటరామరాజు, వయస్సు 65 సం॥లు, దుంపగడప గ్రామం, ఆకివీడు మండలం.
R-8: వెగన్న కృష్ణ వేణి, భర్త: సూర్యనారాయణ రాజు, వయస్సు 65 సం॥లు, దుంపగడప గ్రామం, ఆకివీడు మండలం.
R-9: చేబోలు పార్వతి, భర్త: సత్తిబాబు, వయస్సు 40 సం॥లు, దుంపగడప గ్రామం, ఆకివీడు మండలం.
R-10: దూళ్ళ కుమారి, భర్త: వీరాస్వామి, వయస్సు 50 సం॥లు, దుంపగడప గ్రామం, ఆకివీడు మండలం.
R-11: చిట్టిబొమ్మల లక్ష్మి, భర్త: శ్రీను, వయస్సు 42 సం॥లు, దుంపగడప గ్రామం, ఆకివీడు మండలం.
R-12: నిమ్మల విజయ, భర్త: మహంకాళి, వయస్సు 47 సం॥లు, దుంపగడప గ్రామం, ఆకివీడు మండలం.
R-13: నిమ్మల వరలక్ష్మి, భర్త: రాంబాబు, వయస్సు 42 సం॥లు, దుంపగడప గ్రామం, ఆకివీడు మండలం.
R-14: చింతలపాటి హైమావతి, భర్త: సత్యనారాయణ, వయస్సు 60 సం॥లు, దుంపగడప గ్రామం, ఆకివీడు మండలం.
R-15: బందుల ప్రసన్న, భర్త: రామకృష్ణ, వయస్సు 45 సం॥లు, దుంపగడప గ్రామం, ఆకివీడు మండలం.
R-16: ఆరేటి భవాని, భర్త: వేణు గోపాలరావు, వయస్సు 55 సం॥లు, దుంపగడప గ్రామం, ఆకివీడు మండలం.
R-17: మిద్దే మంగ, భర్త: పుల్లయ్య, వయస్సు 30 సం॥లు, దుంపగడప గ్రామం, ఆకివీడు మండలం.
R-18: బొల్ల కుమారి, భర్త: సీతారామయ్య, వయస్సు 50 సం॥లు, దుంపగడప గ్రామం, ఆకివీడు మండలం.
R-19: జంపన సీతారామరాజు, తండ్రి: సత్తిరాజు, వయస్సు 60 సం॥లు, కైకలూరు గ్రామం, కైకలూరు మండలం.
R-20: ది అఫీషియల్ రిసీవర్, రాజమహేంద్రవరం.

ఇందుమూలముగా మీకు తెలియజేయునది ఏమనగా పిటీషనరుగా ఇన్సాల్వెంటుగా డిక్లేరు చేయమని 20వ రెస్పాండెంటు ద్వారా పిటీషను 'బి' షెడ్యూలు ఆస్థి ప్రాఫిట్స్‌ని 1 టు 19 రెస్పాండెంట్స్‌కి పంచమని పైకోర్టు నందు ఇన్సాల్వెంటు పిటీషను దాఖలు చేసియున్నాడు. కావున మీకు గాని ఇంకా ఎవరికైనా గాని ఆక్షేపణలు ఉన్న ఎడల **ది.23-12-2022వ తేదీన ఉదయం గం॥ 10:30 ని॥ల లగాయితూ మీరు స్వయంగా గాని, మీ తరుపు న్యాయవాదితో గాని పై కోర్టు నందు హాజర అయ్యి మీ వాదనను తెలుపుకోవలెను.** లేని ఎడల శ్రీ కోర్టు వారు మీకు పరోక్షముగా తీర్పు చెబుదురు.

(శ్రీ కోర్టు వారి ఆర్డరు ప్రకారం)

పెద్దాపురం, **అత్తిలి ప్రభూజీ**
06-12-2022. అడ్వకేట్, పెద్దాపురం.

లింకు డాక్యుమెంట్ పోయినది

శీరం సూర్యకుమారి, భర్త: మధుసూదన రావు, బురుగుంట చెరువు వద్ద, మండపేట, కోనసీమ జిల్లా అను వారు వారి ఆస్థి తాలూకా **దస్తావేజు నెం. 1176/2008ను** జిరాక్సు తీసుకొనుటకు కలువ పువ్వు సెంటర్‌కు మోటారు సైకిల్‌పై వెళ్తున్న సమయంలో దారి మధ్యలో పోగొట్టుకున్నాను. కావున పై దస్తావేజు ఎవరికైనా దొరికినచో పై అడ్రసు నందు గాని **సెల్ నెం. 90593 55554** నెంబరుకు గాని తెలియజపరచగలరు.

పాస్‌పోర్టు పోయినది

కొండేపూడి చిలకమ్మ, భర్త: కొండేపూడి భవాని ప్రసాద్, ఇం.నం. 5-111/1, అంబేద్కర్ కాలనీ, హరిజనపేట, ఉండ్రాజవరం మండలం, తూర్పు గోదావరి జిల్లా, కాల్దారి గ్రామ కాపురస్తులు, నా తాలూకు ఒరిజినల్ పాస్‌పోర్ట్ నం. **G0822664**రు గలది నవంబర్ నెలలో కాల్దారి నుండి ఉండ్రాజవరం వెళుతుండగా మార్గమధ్యంలో పోయినది. దొరికిన వారు ఈ క్రింది అడ్రస్సుకు అందించగలరు.

కొండేపూడి చిలకమ్మ
భర్త: కొండేపూడి భవాని ప్రసాద్,
ఇం.నం.5-111/1, అంబేద్కర్ కాలనీ,
హరిజనపేట, కాల్దారి,
ఉండ్రాజవరం మండలం, తూ॥గో॥జిల్లా.
పిన్: 534 329. సెల్ 99895 20956

మహారాజశ్రీ రామచంద్రపురం అడిషినల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

ఓ.ఎస్.నెం. 14/2021

బిట్వీన్:
కొత్తపల్లి పనసరామన్న చౌదిరి, తండ్రి: వెంకటరావు, వయస్సు 50 సం॥లు, డో.నెం. 2-105, పాణింగపల్లి, కె.గంగవరం మండలం. ...వాది
అండ్
రెడ్డి రాంబాబు, తండ్రి: రెడ్డి సూర్యారావు, వయస్సు 47 సం॥లు, డో.నెం. 6-67, రాయిచెరువు, R/o. బాపనయ్య చెరువు, వెంకటాయపాలెం, రామచంద్రాపురం మండలం. ...ప్రతివాది

పై నెంబరు దావాలో ప్రతివాదికి ఎన్నిసార్లు సమన్లు పంపినను తీసుకొనక కాలయాపన చేస్తున్నందున గౌరవ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం ప్రతివాది **ది.28-12-2022న ఉదయం గం॥ 10:30 ని॥లకు, స్వయంగా గాని, వకీలు ద్వారా గాని హాజరు అయ్యి ఆక్షేపణలు తెలుపుకొనవలయును.** లేనిచో వారి పరోక్షమున తీర్మానించబడును.

రామచంద్రపురం, **అల్లం గనిరాజు**
01-12-22. అడ్వకేట్, రామచంద్రపురం.

ప్రకటన
మహారాజశ్రీ మచిలీపట్నం ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జివారి కోర్టులో
I.A.No. 380/2021 in O.S.No. 376/2021

Between:
Pamarthi Chandralekha and another ...Petitioners
And
Murari Vijayalakshmi and 7 others ...Respondents

Respondent No.3:
Puli Dhanlakshmi, W/o. Ram Babu,
R/o Flat No.D4, D.No.74-11-3/15,
Karthikeya Enclave, Prakash Nagar, Raja Mahendravaram, East Godavari District.

పై I.A.No. 380/2021 in O.S.No. 376/2021 లో Petitioners అయిన Pamarthi Chandralekha మరియు ఆమె కుమారుడు అయిన Pamarthi Ashok, పై నెంబరు Petition లో Respondents అయిన Murari Vijayalakshmi మరియు 7 ఇతరుల పై Temporary Injunction నిమిత్తం Petition దాఖలు చేసినారు. సదరు పై నెంబరు I.A లో మీరు మూడవ రెస్పాండెంట్ Puli Dhanlakshmi, W/o Ram Babu గార్కి నోటీసులు ఎన్ని పర్యాయములు పంపించినను ఉద్దేశ్యపూర్వకంగా తీసుకొనకుండా కాలయాపన చేయుచున్నందున శ్రీ కోర్టువారి అనుమతితో ఈ పేపరు ప్రకటన ద్వారా పై I.A.No. 380/2021 in O.S.No. 376/2021 లో మీకు నోటీసు జారీ చేయటం అయినది. కావున సదరు పై నెంబరు I.A పై ఎటువంటి అభ్యంతరములు ఉన్నయెడల ది.27-12-2022వ తేదీన ఉదయం 10-30 గంటలకు పై శ్రీ కోర్టువారి ఎదుట మీరు స్వయంగా గానీ లేదా మీ తరపు న్యాయవాది ద్వారా గానీ హాజరు అయి మీ ఆక్షేపణలు తెలియ పరచుకొనవలెను.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారము)
వాయిదాతేదీ:27-12-2022

ఇట్లు
M.Suresh Babu
Advocate For Petitioners
Machilipatnam

ప్రకటన
మహారాజశ్రీ మచిలీపట్నం ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జివారి కోర్టులో
O.S.No. 376/2021

Between:
Pamarthi Chandralekha and another ...Plaintiffs
And
Murari Vijayalakshmi and 7 others ...Defendants

Defendant No.3:
Puli Dhanlakshmi, W/o. Ram Babu,
R/o Flat No.D4, D.No.74-11-3/15,
Karthikeya Enclave, Prakash Nagar, Raja Mahendravaram, East Godavari District.

పై O.S.No. 376/2021 లో Plaintiffs అయిన Pamarthi Chandralekha మరియు ఆమె కుమారుడు అయిన Pamarthi Ashok, పై నెంబరు దావా లో Defendants అయిన Murari Vijayalakshmi మరియు 7 ఇతరుల పై Partition నిమిత్తం దావా దాఖలు చేసినారు. సదరు పై నెంబరు O.S లో మీరు మూడవ ప్రతివాది Puli Dhanlakshmi, W/o Ram Babu గార్కి దావా సమన్లు ఎన్ని పర్యాయములు పంపించినను ఉద్దేశ్య పూర్వకంగా తీసుకొనకుండా కాలయాపన చేయుచున్నందున శ్రీ కోర్టువారి అనుమతితో ఈ పేపరు ప్రకటన ద్వారా పై O.S.No. 376/2021 లో మీకు దావా సమన్లు జారి చేయటం అయినది. కావున సదరు పై నెంబరు O.S పై ఎటువంటి అభ్యంతరములు ఉన్న యెడల ది.27-12-2022వ తేదీన ఉదయం 10-30 గంటలకు పై శ్రీ కోర్టువారి ఎదుట మీరు స్వయంగా గానీ లేదా మీ తరపు న్యాయవాది ద్వారా గానీ హాజరు అయి మీ ఆక్షేపణలు తెలియపరచుకొనవలెను.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారము)
వాయిదాతేదీ:27-12-2022

ఇట్లు
M.Suresh Babu
Advocate For Plaintiffs
Machilipatnam

నకిలీ వైద్యులపై చర్యలు తప్పవు : కలెక్టర్

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

జిల్లాలో నకిలీ వైద్యులు, నకలీ వైద్య ధవ పత్రాలతో ఆసుపత్రులను నిర్వహించే వారిపై చర్యలు తీసుకుంటామని కలెక్టర్ డాక్టర్ కె.మాధవీలత హెచ్చరించారు. మంగళవారం కలెక్టరేట్‌లోని స్పందన హాల్లో టాస్క్ ఫోర్స్ కమిటీ సభ్యులతో కలెక్టర్ సమావేశమయ్యారు. కలెక్టర్ మాట్లాడుతూ ఇటీవల నకిలీ డాక్టర్ సర్టిఫికెట్ ద్వారా ఆసుపత్రి నిర్వహించి, వైద్యం చేస్తూ ఒకరి మరణానికి కారణం అయిన ఘటన రాష్ట్ర వ్యాప్తంగా చర్చనీయాంశం అయ్యిందన్నారు. ఈ మేరకు జిల్లాలో తనికీలను ముమ్మరం చేయాల్సి ఉందన్నారు. జిల్లాలో నకిలీ వైద్య సేవలు అందించే ఆసుపత్రులు నిర్వహించే వారి వివరాలు సమగ్రంగా సేకరించడం కోసం క్షేత్ర స్థాయిలో ముమ్మరంగా తనిఖీలు చేపట్టాలని స్పష్టం చేశారు. ప్రజల ఆరోగ్యాలతో, ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న అటువంటి వారి విషయంలో కఠినమైన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. దీని కోసం జిల్లాలో నాలుగు బృందాలను ఏర్పాటు చేశామని, అవసరం అయితే మరిన్ని బందాల ఏర్పాటుకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు నివేదిక అందించాలన్నారు. ఈ బందాల్లో వైద్య, ఆరోగ్య శాఖ, ఇండియన్ మెడికల్ అసోసియేషన్ సభ్యులు, స్వచ్ఛంద సంస్థ తరపున ఒకరు సభ్యులుగా ఉంటారన్నారు. తనిఖీలు క్షేత్ర స్థాయిలో చేపట్టే సందర్భంలో చెక్ లిస్ట్ రూపొందించడం కీలకమన్నారు. జిల్లాలో గత 5, 6 సంవత్సరాల్లో ఏర్పాటు చేసిన ఆసుపత్రుల్లో తనిఖీ చేపట్టి, తదుపరి మిగిలిన ఆసుపత్రుల రికార్డులను సమగ్రంగా పరిశీలన చేయాలని ఆదేశించారు. ప్రతి ఆసుపత్రి ప్రభుత్వ నింధనలకు లోబడి ఐదేళ్లకోసారి రెన్యువల్ చేయించుకోవాలన్నారు. రెన్యూవల్ కోసం పెండింగ్‌లో ఉన్న వాటిని పరిశీలించాలన్నారు. జిల్లా స్థాయి కమిటీలో డిఎంఅండ్‌హెచ్ఒ కె.వెంకటేశ్వరరావు, ఐఎంఎ సభ్యులు ఎస్.గురుప్రసాద్, డిఆర్‌డిఎ పీడీ, స్వచ్ఛంద సంస్థ తరపున జక్కంపూడి విజయలక్ష్మి ఉంటారన్నారు. కేసుల నమోదుపై పోలీసులతో సమన్వయం చేసుకోవాలన్నారు. ఈ సమావేశంలో డిఎంఅండ్‌హెచ్ఒ, ఐఎంఎ సభ్యులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.